క్లుప్తంగా

విశ్రాంత వైద్యులకు సత్కారం


సత్కారం అందుకున్న వైద్యులు

కావలి: జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని కావలిలోని విశ్రాంత ప్రభుత్వ వైద్యులను కావలి తాలూకా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం శనివారం సత్కారించిది. స్థానిక పెన్షనర్ల అసోసియేషన్‌లో జరిగిన కార్యక్రమంలో ఆ సంఘం సభ్యులు వైద్యులు డాక్టర్ ఎస్. ప్రభాకర్‌నాయుడు, డాక్టర్ వీవీ సుబ్బారావు, డాక్టర్ డి.వీరస్వామినాయుడు, డాక్టర్ టి.నాగమణి తదితరులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పెన్షన్ల సంఘం నాయకులు ఆకుల రమణయ్య, రవికుమార్, బీకే సాయిరాం సింగ్, వెంకయ్య పాల్గొన్నారు.

గిరిజనులకు అన్నదానం


గిరిజనులకు అన్న ప్యాకెట్లు అందజేసి, కేక్ తినిపిస్తున్న నున్నా మురళీ కుటుంబ సభ్యులు

కావలి: పట్టణంలోని 28వ వార్డు వైఎస్సార్‌సీపీ నేత నున్నా మురళీ తన పుట్టిన రోజును పురస్కరించుకుని శనివారం స్థానిక కావిలేరి గుంట వద్ద ఉన్న గిరిజనులకు అన్నదానం చేశారు. కుటుంబ సభ్యులతో కలిసి గిరిజనుల మధ్య కేక్‌కట్ చేసి వారికి తినిపించారు. నిరుపేదలైన గిరిజనులకు అవకాశం ఉంటే ఒక్క పూట అన్నం పెట్టినా పుణ్యమన్నారు.

77.78 శాతం పింఛన్ల పంపిణీ


వెన్నవాడలో పింఛన్ పంపిణీ చేస్తున్న వలంటీరు

ఆత్మకూరురూరల్: మండలంలోని 11 సచివాలయాల పరిధిలో ప్రభుత్వం అందజేస్తున్న సామాజిక పింఛన్ల పంపిణీ శనివారం తొలి రోజు 77.78 శాతం పూర్తయిందని ఆత్మకూరు ఎంపీడీఓ ఐజాక్ ప్రవీణ్ అన్నారు. మొత్తం 3,795 లబ్ధిదారులకు పింఛన్ నగదు వలంటీర్లు, సచివాలయ సిబ్బంది ద్వారా పంపిణీ చేశామన్నారు.

మహిళా పారిశ్రామికవేత్తలకు రుణ సదుపాయం

చేజర్ల (సోమశిల): మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం కల్పిస్తామని పలువురు బ్యాంక్ మేనేజర్లు అన్నారు. శనివారం అనంతసాగరంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఉమెన్ లెడ్ ఎంటర్‌ప్రైజెస్ స్కీమ్‌లో భాగంగా రుణ మేళా నిర్వహించారు. ఈ స్కీమ్ ద్వారా ప్రతి సభ్యురాలు పారిశ్రామికవేత్తగా ఎదిగేందుకు అవకాశముందన్నారు. రూ.2 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు రుణం పొందవచ్చన్నా రు. మూడు లక్షల వరకు 7 శాతం వడ్డీ, ఆపై రూ.4 లక్షల నుంచి రూ. 10 లక్షల వరకు 10 శాతం వడ్డీ ఉంటుందన్నారు. కొత్తగా కూడా రుణాలు తీసుకోవచ్చన్నారు. ఈ స్కీమ్‌లో పీఎంఈజీపీ, పీఎంఎఫ్‌ఎంఈ, ముద్ర లోన్స్ తీసుకోవచ్చన్నారు. కేవైసీ పూర్తయిన తర్వాత రుణం మంజూరు చేయడం జరుగుతుందన్నారు. 110 మంది మహిళలు పాల్గొన్నారు. కెనరా బ్యాంక్ ఆత్మకూరు బ్రాంచ్ మేనేజర్ నాగేశ్వరరావు, అనంతసాగరం కెనరా బ్యాంక్ మేనేజర్ డానియల్, ఏపీజీబీ చిలకలమర్రి ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాసులు, సోమశిల ఫీల్డ్ ఆఫీసర్, ఏరియా కో ఆర్డినేటర్ పి వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ టీవీ రమణరావు, సీసీ, వీఓఏలు పాల్గొన్నారు.

సిమెంట్ రోడ్డు పనులకు భూమి పూజ


భూమి పూజ చేస్తున్న డాక్టర్ కేవీ శ్రావణ్‌కుమార్

ఆత్మకూరు: పట్టణంలో 4వ వార్డు జేఆర్‌పేటలో అంతర్గత సిమెంట్ రోడ్ల నిర్మాణానికి మున్సిపల్ వైస్ చైర్మన్ డాక్టర్ కేవీ శ్రావణ్‌కుమార్ శనివారం భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. కొన్నేళ్లుగా రోడ్డు దెబ్బతిని ఉండడంతో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో స్థానికులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. వార్డు కౌన్సిలర్ కోడూరు కౌసల్యమ్మ రోడ్డు మంజూరుకు ప్రతిపాదనలు పంపడంతో సచివాలయం నిధులతో నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి.

మైనార్టీల సంక్షేమమే సీఎం ధ్యేయం

ఉదయగిరి: మైనార్టీల సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన చేస్తున్నారని వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ గడియాల్చి ఎస్దాని అన్నారు. ఆయన శనివారం మండలంలోని వెంగళరావునగర్‌లో జామియా మసీదులో హల్ దిల్‌మే వైఎస్సార్, హమ్ సబ్ జగన్‌కే సాథ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ దర్గా, మసీదుల్లో మౌలిక వసతుల కల్పనపై నివేదికలు తయారు చేసి ప్రభుత్వానికి తెలియపరుస్తానన్నారు. మసీదు పెద్దలు సయ్యద్ అబ్దుల్లా, షేక్ మహబూబ్ సుభాని, షేక్ కరిముల్లా పాల్గొన్నారు.

ప్రజా ప్రభుత్వంగా సుస్థిర స్థానం

- అట్టహాసంగా 'జగనన్న సురక్ష' ప్రారంభం
- కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి


కావలి పట్టణంలో లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కావలి: రాష్ట్ర ప్రజల్లో జగనన్న పాలనతో ప్రజా ప్రభుత్వంగా సుస్థిరస్థానాన్ని సంపాదించుకుందని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని పాతూరు సచివాలయం, కావలి మండలం సిరిపురం, దగదర్తి సచివాలయాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం అట్టహాసంగా ప్రారంభమైంది. తొలి రోజు నిర్వహించిన క్యాంపుల్లో క్యాంపుల్లో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పారదర్శక పాలనకు నిదర్శనం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వమన్నారు. సంక్షేమ పథకాల అమల్లో పార్టీ, కులం, మతం, ప్రాంతం చూడకుండా అర్హతే ప్రామాణికంగా అందిస్తున్నారన్నారు. 'జగనన్న సురక్ష' కార్యక్రమాన్ని జూలైలో ప్రారంభించడానికి ముఖ్య ఉద్దేశం ఈ నెలలోనే విద్యార్థులు కళాశాలలకు వెళ్తారు. వారికి కావాల్సిన సర్టిఫికెట్లను ముందుగానే ఇవ్వడం ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుంది. దీంతో పాటు సంక్షేమ పథకాలు కూడా ఆగస్టు నుంచే పథకాల క్యాలెండర్ అమలవుతుంది. అందుకని ఈ నెలలో పథకాలకు లింక్ చేయాల్సిన సర్టిఫికెట్లను ప్రభుత్వం అందిస్తోంది' అని ఎమ్మెల్యే వివరించారు. గతంలో టీడీపీ హయాంలో జన్మభూమి కమిటీ సిఫార్సులు, టీడీపీ నాయకుల సూచనల మేరకు పథకాలు ఇచ్చేవారని గుర్తు చేశారు. ఎక్కడైనా మాకు ఈ సమస్యలు ఉన్నాయని ప్రజలు అధికారుల వద్దకు వస్తారని, కానీ సీఎం జగన్ మాత్రం అధికారులనే ప్రజల వద్దకు పంపించి మీ సమస్యలు ఏంటి అని తెలుసుకుని వాటిని పరిష్కరిస్తూ సుపరిపాలనకు నాంది పలకారన్నారు. కావలి ఆర్డీఓ శీనానాయక్, మున్సిపల్ కమిషనర్ ఈగ కిరణ్, వైఎస్సార్‌సీపీ నాయకులు జనిగర్ల మహేంద్రయాదవ్, పొనుగోటి అనురాధ, వివిధ శాఖల అధికారులు, ఎంపీపీ కొండమ్మ, జెడ్పీటీసీ రాఘవులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ఒక్క రోజులోనే సర్టిఫికెట్లు ఇస్తున్న ఘనత సీఎం జగన్‌దే

దగదర్తి (కావలి): తమ బిడ్డల చదువుల కోసం అవసరమైన సర్టిఫికెట్లు రెవెన్యూ అధికారుల నుంచి పొందాలంటే ఎన్ని అవస్థలు పడేవారో అందరికీ తెలుసని, పేద ప్రజల బాధలు తెలిసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక్క రోజులోనే అన్ని రకాల సర్టిఫికెట్లు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతోందని దగదర్తి ఎంపీపీ తాళ్లూరు ప్రసాద్‌నాయుడు అన్నారు. దగదర్తిలో శనివారం ప్రారంభమైన జగనన్న సురక్ష క్యాంపులో ఆయన మాట్లాడుతూ ప్రజల అవసరాలు గుర్తించి ప్రత్యేక ప్రణాళికల ద్వారా వాటిని పరిష్కరిస్తున్న ప్రభుత్వమన్నారు. ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డితో కలిసి లబ్ధిదారులకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పోలేపల్లి అనిల్‌కుమార్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వైస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

ప్రజలకు అండగా 'జగనన్న సురక్ష'

బిట్రగుంట: రాష్ట్రంలో ప్రతి పేదకుటుంబానికి అండగా నిలివడమే లక్ష్యంగా ప్రభుత్వం 'జగనన్న సురక్ష' పేరుతో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అన్నారు. బోగోలు సచివాలయంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ఎమ్మెల్యే శనివారం ముఖ్యఅతిథిగా హాజరై లబ్ధిదారులకు అవసరమైన వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అక్కడికక్కడే సమస్యలు పరిష్కరించి పథకాలు మంజూరు చేసేలా ఈ వినూత్న కార్యక్రమం చేపట్టినట్లు వివరించారు. ఎంపీపీ మేకల సుజాత, జడ్పీటీసీ మద్దిబోయిన కీర్తన, బోగోలు సర్పంచ్ పందిపాటి అనిత, వైఎస్సార్‌సీపీ నాయకులు మద్దిబోయిన వీరరఘు, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

జగనన్నతోనే రాష్ట్రం సురక్షం

అల్లూరు: ముఖ్యమంత్రి జగనన్నతోనే రాష్ట్రం సురక్షంగా, సుభిక్షంగా ఉంటుందని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అన్నారు. స్థానిక అల్లూరు-1 సచివాలయంలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. దరఖాస్తుదారులకు జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, ఆర్డీఓ శీనానాయక్‌తో కలిసి ఎమ్మెల్యే ధ్రువపత్రాలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వంలో ఒక్క సర్టిఫికెట్ కావాలన్న ప్రభుత్వ కార్యలయాల చుట్టూ తిరిగి తిరిగి విసిగిపోయేవారన్నారు. జగనన్న ప్రభుత్వంలో సచివాలయ వ్యవస్థ, వలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేయడంతో ఇంటివద్దకే అన్ని పథకాలు, సర్టిఫికెట్లు వస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శిరేఖ, జెడ్పీటీసీ వీణమ్మ, తహసీల్దార్ చంద్రశేఖర్, నాయకులు దండా కృష్ణారెడ్డి, నీలం సాయికుమార్, షేక్ ఉస్మాన్ షరీఫ్, ఊటు శ్రీకాంత్‌రెడ్డి, మేడా కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంటి ముంగిటకే ప్రభుత్వ సేవలు
– ఆర్డీఓ కరుణకుమారి

ఆత్మకూరు: ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందించడంతో పాటు పలు ముఖ్య అవసరాలైన సర్టిఫికెట్లు వ్యయ ప్రయాసలకు లోను కాకుండా ఇంటి ముంగిటకే చేర్చే కార్యక్రమం జగనన్న సురక్ష అని ఆత్మకూరు ఆర్డీఓ సాధు కరుణకుమారి అన్నారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 1, 2 వార్డుల సచివాలయం వెంకట్రావుపల్లిలో శనివారం జగనన్న సురక్షపై దరఖాస్తుదారులతో తొలి సమావేశం నిర్వహించారు. ఆర్డీఓ సాధు కరుణకుమారి మాట్లాడుతూ గత వారం రోజులుగా సచివాలయాల పరిధిలోని వలంటీర్లు, సిబ్బంది వారికి కేటాయించిన ఇళ్లకు వెళ్లి ప్రభుత్వపరంగా తీర్చాల్సిన సమస్యలను నమోదు చేసుకోవడంతో పాటు అన్ని అర్హతలు ఉండి సంక్షేమ ఫలాలు అందని వారి వివరాలు నమోదు చేసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ జి వెంకటరమణమ్మ, వైస్ చైర్మన్ డాక్టర్ కేవీ శ్రావణ్‌కుమార్, పట్టణ పార్టీ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య, సొసైటీ అధ్యక్షుడు ఎస్. ప్రతాప్‌రెడ్డి, కౌన్సిలర్ శివకోటారెడ్డి, ఐవీ రమణారెడ్డి, మెప్మా అధికారులు అంకయ్య, మాధవి, ఆర్పీలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

చేజర్ల: రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించేందుకే జగనన్న సురక్ష పథకాన్ని ప్రారంభించిందని చేజర్ల జెడ్పీటీసీ పీర్ల పార్థసారధి అన్నారు. మండలంలోని ఆదూరుపల్లి సచివాలయంలో శనివారం జగనన్న సురక్ష ప్రారంభించారు. తహసీల్దార్ బి.శివకృష్ణయ్య, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ తూమాటి విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీడీఓ షేక్ కరిముల్లా, ఈఓపీఆర్డీ రామయ్య, ఆర్‌ఐ సుమతి, సర్పంచ్ నారాయణమ్మ, ఉపసర్పంచ్ చీర్ల రమణయ్య, పంచాయతీ సెక్రటరీ ఏ ఆంజనేయులు పాల్గొన్నారు

అనంతసాగరంలో

అనంతసాగరం సచివాలయాలు 1, 2ల్లో జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెయ్యల సంపూర్ణమ్మ, ఇన్‌చార్జి తహసీల్దార్ ప్రదీప్, ఎంపీడీఓ మధుసూదన్‌రావు, వైస్ ఎంపీపీ అల్లంపాటి సుధాకర్‌రెడ్డి శాప్ డైరెక్టర్ కాలువ నర్సింహులు, జేసీఎస్ కో ఆర్డినేటర్ అక్కులరెడ్డి అంకిరెడ్డి సర్పంచ్ కమతం శోభ, వైఎస్సార్‌సీపీ నేత బట్రెడ్డి జనార్దన్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

ప్రతి సమస్య పరిష్కారానికే..

అనుమసముద్రంపేట: ప్రజలకు ప్రతి సమస్య పరిష్కారానికే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తహసీల్దారు ఏవీ రమణరావు అన్నారు. శనివారం ఏఎస్‌పేట సచివాలయంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను అందించి సమస్యలను సత్వరమే పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ భాస్కర్, సర్పంచ్ తాజున్నీసా, మాజీ ఎంపీటీసీ సభ్యులు షబ్బీర్, ఏఎంసీ డైరెక్టర్ ఖాదర్‌బాషా, వైఎస్సార్‌సీపీ నాయకులు జిలాని, అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

సంగం: సంగం సచివాలయంలో శనివారం ఇన్‌చార్జి తహసీల్దారు అశోక్, ఎంపీడీఓ గోపి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. దరఖాస్తుదారులకు ధ్రువపత్రాలను అందజేశారు. ఎంపీడీఓ గోపి మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం సర్వే ద్వారా 1,017 ఇళ్లలో పలురకాల సమస్యలను గుర్తించి ఆన్‌లైన్‌లో నమోదు చేశామని తెలిపారు. క్యాంప్‌లో 849 సర్టిఫికెట్స్ అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమణమ్మ, డీటీ ప్రవీణ్, వైఎస్సార్‌సీపీ నాయకులు కంటాబత్తిన రఘునాథరెడ్డి, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

ధ్రువపత్రాల సమస్యకు పరిష్కారం

ఆత్మకూరురూరల్(మర్రిపాడు): జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ధ్రువపత్రాల సమస్యకు పరిష్కారం లభిస్తుందని నాయకులు, అధికారులు అన్నారు. మర్రిపాడు మండలం అల్లంపాడు, చుంచులూరు సచివాలయాల్లో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. మర్రిపాడు మండల వైఎస్సార్‌సీపీ మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులునాయుడు, భీమవరం సొసైటీ అధ్యక్షుడు సోమల మాధవరెడ్డి మాట్లాడుతూ అనాదిగా చిన్న సర్టిఫికెట్లు కావాలన్నా అధికారుల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సి వచ్చేదన్నారు. తహసీల్దారు ఆనందరావు, ఇన్‌చార్జి ఎంపీడీఓ మస్తాన్‌ఖాన్, ఆర్‌ఐ సురేంద్ర, సచివాలయాల కన్వీనర్లు షేక్ మౌలాలి, ఇందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, స్థానిక నాయకులు గువ్వల వెంగళరెడ్డి, అన్నపురెడ్డి కృష్ణారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్‌ఓలు, గృహ సారథులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో జనం సమస్యల పరిష్కారం

ఆత్మకూరురూరల్: ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పనిలేకుండా సంబంధిత అధికారులే లబ్ధిదారుల వద్దకు వచ్చి వారికి అవసరమైన ధ్రువపత్రాలు అందించి సమస్యలు పరిష్కరించేందుకు జగనన్న సురక్ష ప్రభుత్వం అమలు చేస్తుందని ఆత్మకూరు ఆర్డీఓ కరుణకుమారి, ఆత్మకూరు ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని చెర్లోయడవల్లిలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎంపీడీఓ ఐజాక్ ప్రవీణ్, తహసీల్దారు లక్ష్మీ నరసింహం, ఈఓఆర్డీ ఉషారాణి, ఏఓ శ్రీనివాసరావు, ఏపీఓ శిరీషా, సర్పంచ్ చేరెడ్డి శ్యామల, సచివాలయాల కోఆర్డినేటర్లు పద్మారెడ్డి, మోహన్‌రెడ్డి, గృహ సారథులు, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యల పరిష్కార వేదిక జగనన్న సురక్ష

ఉదయగిరి: సమస్యల పరిష్కార వేదిక జగనన్న సురక్ష కార్యక్రమం అని డ్వామా పీడీ వెంకట్రావు అన్నారు. శనివారం మండలంలోని శకునాలపల్లి సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు అవసరమైన 11 రకాల ధ్రువపత్రాలను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందన్నారు. ఆధార్‌లో మార్పులు, చేర్పులు, కొత్త రేషన్‌కార్డుల మంజూరు, ఆన్‌లైన్‌లో భూముల వివరాల మార్పులు చేర్పులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కల్లూరు వెంకటేశ్వర్లురెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు గాజుల తాజుద్దీన్, జెడ్పీటీసీ మోది రామాంజనేయులు, జేసీఎస్ కన్వీనరు కల్లూరు కృష్ణారెడ్డి, సొసైటీ అధ్యక్షుడు కల్లూరు రమణారెడ్డి, తహసీల్దార్ జగదీష్‌బాబు, ఇన్‌చార్జి ఎంపీడీఓ మల్లికార్జునరావు, ఈఓపీఆర్డీ నరసయ్య, పంచాయతీ కార్యదర్శులు కరిముల్లా, నాగూర్‌బీ తదితరులు పాల్గొన్నారు.

జలదంకి: అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందాలన్నదే జగనన్న సురక్ష కార్యక్రమ ఉద్దేశమని తహసీల్దార్ సీహెచ్ పద్మావతి అన్నారు. శనివారం తహసీల్దార్ చినక్రాక సచివాలయంలో, ఎంపీడీఓ శ్రీధర్‌బాబు చోడవరం సచివాలయంలో జగనన్న సురక్ష క్యాంపులు నిర్వహించారు. ఆర్‌ఐ భరత్, ఈఓపీఆర్డీ రామకృష్ణారెడ్డి, వీఆర్వో బాలకోటయ్య, వేములపాడు, చినక్రాక, చోడవరం సర్పంచ్‌లు బోడి మండ్ల కృష్ణారెడ్డి, పులి సుస్మిత, వల్లంరెడ్డి నరసారెడ్డి, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

వరికుంటపాడు: క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం, ప్రభుత్వ పథకాల లబ్ధి కోసమే ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తోందని జెడ్పీటీసీ రావిళ్ల నాగేంద్ర, మండల ఉపాధ్యక్షుడు దేవనబోయిన మధు అన్నారు. శనివారం మండలంలోని జి.కొండారెడ్డిపల్లెలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా వలంటీర్లు చూడాలన్నారు. తహసీల్దార్ సయ్యద్ ఇక్బాల్, ఎంపీడీఓ విజయభాస్కరరావు, సర్పంచ్ కుమ్మిత ప్రతాప్‌రెడ్డి, కార్యక్రమ ప్రత్యేక అధికారి వైనారూత్, సచివాలయ కన్వీనర్లు కాశీరెడ్డి, సుబ్బమ్మ, కార్యదర్శి శివకుమార్, వైఎస్సార్‌సీపీ నాయకులు మూలె వీరారెడ్డి, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

దుత్తలూరు: క్షేత్రస్థాయిలో సమస్యలు పరిష్కరించేందుకే ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ఎంపీపీ చేజర్ల జయంత్‌రెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని బోడవారిపల్లిలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. అనంతరం దరఖాస్తుదారులకు పలు రకాల ధ్రువపత్రాలు అందజేశారు. ఎన్‌డీసీ డైరెక్టర్ చేజర్ల చలమారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనరు వాసిపల్లి వెంకటేశ్వర్లురెడ్డి, మండల జేసీఎస్ కన్వీనరు అడుసుమల్లి శ్రీహరినాయుడు, నందిపాడు సొసైటీ అధ్యక్షుడు ఉండేల గురవారెడ్డి, తహసీల్దార్ సోమ్లానాయక్, ఎంపీడీఓ సాయిప్రసాద్, ఎంపీటీసీ ఓబులమ్మ, సర్పంచ్ కొండారెడ్డి, ఏఓ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా పథకాలు మంజూరు

కొండాపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షమ పథకాలను అందిస్తున్నారని సత్యవోలు, గానుగపెంట సర్పంచ్ పరుచూరి మాల్యాద్రి, మంచాల మల్లికార్జున అన్నారు. శనివారం సత్యవోలు, గానుగపెంట పంచాయతీల్లో తహసీల్దార్ హుస్సేన్, ఎంపీడీఓ బ్రహ్మయ్య జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. దరఖాస్తుదారులకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లెక్కల వెంకటరమణయ్య, గంగా మాల్యాద్రి, పంచాయతీ కార్యదర్శులు ప్రదీప్, భాస్కర్, రవీంద్ర, పంచాయతీ ఈఓపీఆర్డీ శేషసాయి, సచివాలయ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ప్రజల చెంతకు పాలన

కలిగిరి: గ్రామాల్లో గ్రామ సచివాలయాలు, వలంటీర్ల వ్యవస్థ ఏర్పాటు ద్వారా ప్రజల చెంతకు పాలనను చేరువ చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని జెడ్పీటీసీ సభ్యుడు పాలూరు మాల్యాద్రిరెడ్డి తెలిపారు. పోలంపాడు, చిన్నఅన్నలూరు సచివాలయాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం గ్రామసభలను శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి, కేడీపాడు పీఏసీఎస్ చైర్మన్ ములకా శ్రీనివాసులురెడ్డి, సచివాలయాల మండల జేసీఎస్ కన్వీనర్ మార్లెళ్ల మధుసూదన్‌రెడ్డి, ఎంపీడీఓ ఆర్వీ కళాధర్‌రావు, తహసీల్దార్ శ్రీరామకృష్ణ, డిప్యూటీ తహసీల్దార్ మురళీధర్‌రాజు, ఈఓపీఆర్డీ వెలుగోటి మధు, తదితరులు పాల్గొన్నారు.


ఉదయగిరి: ధ్రువపత్రాలు అందిస్తున్న డ్వామా పీడీ వెంకట్రావు


సత్యవోలులో ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న సర్పంచ్, తహసీల్దార్ తదితరులు


బోగోలులో ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి


ఏఎస్‌పేట: ధ్రువీకరణ పత్రాలను అందజేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు


సంగం: దరఖాస్తుదారులకు ధ్రువపత్రాలను అందజేస్తున్న అధికారులు


చెర్లోయడవల్లిలో ధ్రువపత్రాలు అందజేస్తున్న ఆర్డీఓ కరుణకుమారి, ఎంపీపీ వేణుగోపాల్‌రెడ్డి


చుంచులూరులో ధ్రువపత్రాలు అందజేస్తున్న అధికారులు, నాయకులు


అనంతసాగరంలో దరఖాస్తుదారుడికి ధ్రువీకరణ పత్రం అందిస్తున్న దృశ్యం


చేజర్ల: ధ్రువపత్రాలు అందిస్తున్న అధికారులు


దగదర్తిలో ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డితో కలిసి సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎంపీపీ ప్రసాద్ నాయుడు


కావలి: సిరిపురంలో సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే, అధికారులు, ప్రజా ప్రతినిధులు


ఆత్మకూరు: సర్టిఫికెట్ అందజేస్తున్న ఆర్డీఓ కరుణకుమారి తదితరులు


వరికుంటపాడు: ధ్రువపత్రాలు అందజేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు


దుత్తలూరు: దరఖాస్తుదారులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న అధికారులు


చినక్రాకలో ధ్రువపత్రాలు అందిస్తున్న అధికారులు, ప్రజాప్రనిధులు


కలిగిరి: చిన్నఅన్నలూరులో సర్టిఫికెట్లు అందిస్తున్న జెడ్పీటీసీ మాల్యాద్రిరెడ్డి

టమాటా అమ్మకాలు ప్రారంభించిన ఎమ్మెల్యే


తూకం వేసిన టమాటాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కావలి: పట్టణంలోని రైతుబజారులో సబ్సిడీపై టమాటా అమ్మకాలు చేసే కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ బహిరంగ మార్కెట్‌లో టమాటా కిలో రూ.120 ధర పలుకుతోందని, ప్రజలకు భారం కాకూడదని ప్రభుత్వం టమాటాను కొనుగోలు చేసి సబ్సిడీపై కిలో రూ.50లకే అమ్మకాలు చేస్తుందని చెప్పారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. తొలి రోజు 15 క్వింటాళ్లు టమాటా ప్రభుత్వం కావలి రైతుబజారుకు చేర్చిందని ఎమ్మెల్యే తెలిపారు. రైతుబజార్ ఎస్టేట్ అధికారిణి దార్ల స్వరూప మాట్లాడుతూ రేషన్‌కార్డు, ఆధార్ కార్డు వెంట తెచ్చుకున్న వారికి ఒక కిలో చొప్పున టమాటా ఇస్తున్నామని తెలిపారు. కాగా సాయంత్రానికి 12 క్వింటాళ్ల టమాటా అమ్మకాలు జరిగినట్లు ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్‌యాదవ్, జెడ్పీటీసీ రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

శేషవాహనంపై చెన్నకేశవుడు

సంగం: మండలం మర్రిపాడులో జరుగుతున్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ చెన్నకేశవస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి శేషవాహనోత్సవం జరిగింది. దేవదేవేరులను విశేష పూలతో సుందరంగా అలంకరించారు. వేద పండితులు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రదక్షిణ అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు. దేవదేవేరులకు భక్తులు నైవేద్యాలు సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



ప్రభుత్వాస్పత్రిని పరిశీలించిన ఆర్డీఓ


వివరాలు సేకరిస్తున్న ఆర్డీఓ శీనానాయక్

అల్లూరు: అల్లూరు ప్రభుత్వాస్పత్రిని కావలి ఆర్డీఓ శీనానాయక్ శనివారం పరిశీలించారు. ఈ నెల 20న అల్లూరు నగర పంచాయతీ పరిధిలోని ఎర్రపుగుంట గ్రామానికి చెందిన గిరిజన యువకుడు సుందర్ (25) పాము కాటుకు గురై అల్లూరు ప్రభుత్వాస్పత్రికి రాగా ప్రాథమిక చికిత్స అనంతరం నెల్లూరుకు తరలించగా అక్కడ 10 రోజుల పాటు మృత్యువుతో పోరాడి శనివారం మృతి చెందదాడు. దీనిపై అందిన ఫిర్యాదు మేరకు ఆస్పత్రిలో విచారణ చేపట్టారు.

వైఎస్సార్‌సీపీ బలోపేతానికి అందరూ కృషి చేయాలి



- వైఎస్సార్‌సీపీ కన్వీనర్ మేకపాటి రాజారెడ్డి

వరికుంటపాడు: 2024 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ నాయకులందరూ కలిసికట్టుగా పని చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజారెడ్డి అన్నారు. వరికుంటపాడు కన్వీనరు ఆంద్రా బాలగురవారెడ్డి ఇటీవల స్వల్ప ప్రమాదానికి గురైన నేపథ్యంలో ఆయన్ను పరామర్శించి అక్కడికి వచ్చిన మండల కార్యకర్తలతో మాట్లాడారు. నేతల మధ్య చిన్న చిన్న మనస్పర్థలు, విభేదాలు విడనాడి వైఎస్సార్‌సీపీకి మంచి మెజార్టీ తీసుకొచ్చి సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ గెలిపించుకోవాలన్నారు. మండలంలో రెవెన్యూ, పోలీసు, పంచాయతీరాజ్ తదితర శాఖలకు సంబంధించి అధికారులను సమన్వయం చేసుకుని సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. నియోజకవర్గంలో నెలకొన్న కొన్ని సమస్యలపై కలెక్టర్, ఎస్పీల దృష్టికి తీసుకెళ్లానని, పూర్తి సహకారం అందిస్తామని వారు హామీ ఇచ్చారన్నారు. ఏ ప్రభుత్వ కార్యాలయంలో కూడా అవినీతికి తావు లేకుండా నిష్పక్షపాతమైన పారదర్శక పాలన అందించాలన్నారు. ఈ నెల 5న ఉదయగిరి నియోజకవర్గ కేంద్రంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ సభను జయప్రదం చేసేందుకు అన్ని మండలాల పార్టీ నేతలు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. జెడ్పీటీసీ రావిళ్ల నాగేంద్ర, సొసైటీ అధ్యక్షుడు కామేపల్లి వెంకటరత్నం, వైఎస్సార్‌సీపీ నాయకులు బి.శ్రీనివాసులు, జి.పుల్లయ్య, జి.నాగభూషణం, సరోజనమ్మ, డి.మధు, మానం మస్తానయ్య, నాదెండ్ల రంగయ్య, ఏనుగు వెంకటేశ్వర్లురెడ్డి, ఉండేల సుబ్బారెడ్డి, చిందె నారాయణ, ఉదయగిరి సిఐ వి.గిరిబాబు, ఎస్సై విజయ్‌శ్రీనివాసులు ఉన్నారు.